**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.09.09.2018.**

**<u>వినాయక చవితి సందర్భంగా అనుమతుల కోసం "సింగిల్ విండో" విధానం అమలు</u>**

వినాయక చవితి పండుగను పురస్కరించుకుని ప్రజలు విగ్రహ పందిళ్ళు ఏర్పాటు చేసుకోవడానికి వివిధ శాఖల అనుమతులు తీసుకోవలసి ఉంది. ఈ నేపథంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వినాయక చవితి పందిళ్ళు ఏర్పాటు చేసుకునేందుకు వేగంగా అనుమతులు పొందడానికి నగర పోలీసు శాఖ మరియు జిల్లా యంత్రాంగం కలసి సంయుక్తంగా "సింగిల్ విండో" విధానాన్ని లబ్బీపేట వెటర్నరీ హాస్పటల్ రోడ్డులోని "సిటిజన్ సర్వీసెస్ సెంటర్" నందు ఏర్పాటు చేయడం జరిగింది.

పోలీసు, ఫైర్ మరియు మున్సిపల్ శాఖ అధికారులతో కలసి ఒక బృందంగా ఏర్పడి అనుమతులు మంజూరు చేయడం జరుగుతుంది. కావున పైన పేర్కొన్న సింగిల్ విండో విధానాన్ని వినాయక విగ్రహ పందిళ్ళు ఏర్పాటు చేసుకొనే నిర్వహకులు ఉపయోగించుకుని వేగంగా అనుమతులు పొందగలరని తెలియజేస్తున్నాము.

--xx--